తగ్గిన దిగుబడితో దిగాలు

- నందిపేటలో రోగాల బారిన వరి
- మరోవైపు అకాల వర్షాలు
- ఆగమైపోతున్న అన్నదాత


నందిపేటలో రైతులు ఆరబోసిన వరి ధాన్యం

నందిపేట్(ఆర్మూర్) : ఆరుగాలం కష్టించి రూ. వేలల్లో పెట్టుబడి పెట్టిన వరిపంటకు తెగుళ్ల సోకడంతో దిగుబడిపై రైతు దిగాలు పడ్డాడు. తెగుళ్లకు తోడు అకాల వర్షాల వల్ల వేసిన పంట చేతికి వస్తుందా అనే భయం రైతుల్లో నెలకొంది. రూ. వేలల్లో ఖర్చు చేసి పురుగుల మందులు పిచికారి చేసినా పంట దిగుబడి అమాంతం తగ్గిపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. నందిపేట మండలంలో ఈ యాసంగి సీజన్‌లో రైతులు వరిపంట వైపు మొగ్గు చూపడంతో సుమారు 26,000 పైచిలుకు ఎకరాల్లో వరి వేశా రు. నారుమళ్ల తయారీ నుంచి పురుగుల మందులను పిచికారి చేయడం, చలి తీవ్రతతో నారుసరిగా పెరగకపోవడం నుండి కష్టాలు ప్రారంభమయ్యాయి. తీరా నాటిన తర్వాత పైరు ఎదుగకపోవడంతో రైతులు ఇష్టారీతిగా యూరియా పోశారు. అంతేకాక వరి పంటకు మొగి పురుగు ఆశించడంతో వరి నాటి న మడులలో కుప్పలు కుప్పలుగా పడిపోవడంతో రైతులను ఆందోళన కలిగించింది. మొగి పురుగును నివారించేందుకు రూ. వేలల్లో ఖర్చు చేసి రైతులు రెండు మూడు సార్లు పురుగు మందులు పిచికారి చే శారు. కొద్దిగా అదుపులోకి వచ్చిన కొన్ని రోజులకు ఆకుముడత తెగుళ్లు ఆశించి వేసిన పైరు వేసినట్లు ఉండడంతో ఎదగడానికి బయోజైమ్, శీలింద్ర నాశి ని వంటి మందులు చల్లారు. ఇదేకాక పొట్టదశలో దరి గొలక బయట పడే సమయంలో మొగి పురుగు వల్ల తెల్లకంకి రావడంతో రైతులు తలలు పట్టుకున్నారు. కాగా కోత దశలో అకాల వర్షాలతో పంట నేలకొరగడం, కోసిన పంట ధాన్యం కల్లాలోనే తడిసిపోవడం జరుగుతోంది. పండిన పంట దిగుబడి రాక ఖర్చులు అధికం కావడంతో తమకేం మిగులుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దిగుబడి తగ్గింది..



వరి నారుమళ్ల తయారీ నుంచి ఈ యాసంగిలో కష్టాలు మొదలయ్యాయి. నారుమడి సరిగా పెరగకపోవడం, మొగి పురుగు ఆశించడంతో పురుగు మందుల కోసం రూ. వేలల్లో ఖర్చు చేశాను. కాని ఆశించినంత దిగుబడి రాలేదు. తీవ్రంగా నష్టపోయాను.

– పుప్పకాయల రవి, జోజిపేట, నందిపేట

ప్రభుత్వం ఆదుకోవాలి



విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ట్రాక్టర్, కూలీలకు చేసిన ఖర్చులు పోను దిగుబడి తగ్గడంతో తమకు ఏం మిగులుతుంది. పంటకు రోగాలు రావడంతో పాటు కోత దశలో అకాల వర్షాల వల్ల పూర్తిగా నష్టపోయాం, ప్రభుత్వం తమను ఆదుకోవాలి.

– మచ్చర్ల చిన్నసాయన్న, నందిపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


గోవింద్‌పేట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ మహిపాల్


మేడిపల్లిలో..


మాక్లూర్‌లో కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

పెర్కిట్(ఆర్మూర్) : మండలంలోని గోవింద్‌పేట్‌లో సోమవారం సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాలు ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,060, బీ గ్రేడ్ రకానికి రూ.2,040 మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజు, ఉప సర్పంచ్ బండమీది గంగాధర్, ఎంపీటీసీ యాల్ల రాజ్ కుమార్, డైరెక్టర్లు వంశి, రమేశ్, దార్ల గంగారం తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ : చందూర్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సింగిల్ విండో చైర్మెన్ ప్యారం అశోక్ ప్రారంభించారు. సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ కవిత గబ్బర్ సింగ్, ఎంపీటీసీ సభ్యుడు శ్యాంరావ్, విండో డైరెక్టర్ భజన్ లాల్, విండో సీఈవో భూమయ్య పాల్గొన్నారు.

కొనుగోళ్లలో వేగం పెంచాలి..

మాక్లూర్ : వాతావరణంలో మార్పులు చోటు చేసుకొంటున్నందున కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న కాంటాల వేగం పెంచాలని సీపీఎం నాయకులు కొండ గంగాధర్, పల్లపు వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ పరపతి సంఘం వద్ద కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు శ్రీనివాస్, రాజు, నర్సయ్య ఉన్నారు.

క్లుప్తంగా

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశ్నగారి జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి శివలింగానికి అభిషేకం చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమన్, పీసీ గంగారెడ్డి, గంగాకిషన్, మీనాచందు, కొడిగెల మల్లయ్య, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా ప్రొసీడింగ్ కాపీ అందజేత



బాల్కొండ : ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన చిన్న లింబన్న గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో రైతు బీమా రూ. 5 లక్షలు మంజూరు కాగా ప్రొసీడింగ్ కాపీ సోమవారం ఆయన కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ కోమటి శెట్టి గంగాధర్, ఉప సర్పంచ్ మగ్గిడి మోహన్, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, ఏవో రాజుకుమార్ తదితరులుపాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



బాల్కొండ : ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన గంగాధర్ నివాసమైన గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ రెడ్డి సోమవారం వారి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసాయాన్ని సునీల్ యువ సేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్‌రాంరెడ్డి, గంగాశేషాద్రి, దర్పల్లి నర్సయ్య, భూమేశ్వర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమ్మేళనానికి రావాలి



బాల్కొండ : మోర్తాడ్ మండలం లలిత గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమ్మేళనానికి తరలిరావాలని ఆ పార్టీ బాల్కొండ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని పది గ్రామాల్లో తిరిగి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాగౌడ్, రాజేశ్వర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

వీడీసీపై అసత్య ప్రచారం చేస్తున్నారు



బాల్కొండ : మండల కేంద్ర వీడీసీపై కొందరు కావాలని అసత్య పచారం చేస్తున్నారని బాల్కొండ వీడీసీ సభ్యులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బాల్కొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ గల్లీలోని జీపీకి కేటాయించిన భూమిని వీడీసీ సభ్యులు కొందరికి కట్టబెట్టాలని చూస్తున్నారని కాలనీవాసులు చెప్పడం అబద్ధమన్నారు. కోర్టు నుంచి వచ్చిన సమన్ల ప్రకారమే సమస్యను పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి తోట గంగాకిషన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బోరుబావుల తవ్వకం

వేల్పూర్: వేల్పూర్, అమీనాపూర్, లక్కోర గ్రామాలలో సోమవారం బోరుబావుల తవ్వకం పనులను మండల బిఆర్ఎస్ నాయులు ప్రారంభించారు. వేల్పూర్ అంబేద్కర్ యువజన సంఘం, అమీనాపూర్‌లోని వైకుంఠధామం, లక్కోరలో బోరుబావుల తవ్వకం చేపట్టారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి సహకారంతో రూ. 3 లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు జెడ్పీటీసీ అల్లకొండ భారతి పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో చైర్మెన్ కూచి సిదుద సేవ సమితి సభ్యులు హన్మంత్ రావ్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బోధన్‌రూరల్(బోధన్) : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు ఎంపీపీ బుద్దె సావిత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పర్బన్న సోమవారం తెలిపారు. నేడు ఉదయం 11గంటలకు సమావేశం ఉంటుందని ప్రజాప్రతినిధులు అధికారులు హాజరుకావాలన్నారు.

'నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు'


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి

బాల్కొండ : కేంద్రంలో మోడీ సర్కార్, రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్లు నిరుద్యోగుల ఆశలను ఆవిరి చేశాయని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మెండోరా మండలం నడిమితండాలో కాంగెరస్ పార్టీ హాథ్‌సే హాథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుద్యోగ యువత ఎన్నో ఆశలు పెట్టుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. చివరికి ఉపాధిహామీ పథకాన్ని ఎత్తేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంట గ్యాస్ సిలిండర్ రూ. 500కు ఇస్తామన్నారు. ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మెండోరా, ముప్కాల్ మండలాల అధ్యక్షులు ముత్యం రెడ్డి, గంగాధర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా గద్దెకు భూమి పూజ

ముప్కాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెకు సోమవారం డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగాధర్, కిసాన్ ఖేత్ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజు, నాయకులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక కోసం స్థలమివ్వండి


వినతిపత్రం అందజేస్తున్న వేదిక ప్రతినిధులు

బోధన్‌టౌన్(బోధన్) : బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీ వాసులకు శ్మశాన వాటిక కోసం రెండెకరాల భూమిని కేటాయించాలని శక్కర్‌నగర్ ఐక్య కులాల వేదిక ప్రతినిధులు కోరారు. సోమవారం ఆర్డీవో పరిపాలనాధికారి నజీముద్దిన్‌కు వినతి పత్రం అందజేశారు. ఆచన్‌పల్లి శివారులోని హిందు శ్మశాన వాటికలో శక్కర్‌నగర్, హనుమాన్ టేకిడీ, రాకాసీపేట్, ఫాండు ఫారం, ఆచన్‌పల్లికి చెందిన అన్ని కులాల వారు శ్మశాన వాటినకు ఉపయోగించుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఈ శ్మశాన వాటిక సమాధులతో నిండి పోయింది. నర్సాపూర్ శివారులో సర్వే నెం. 143/1లో 2 ఎకరాల భూమిని హిందు శ్మశాన వాటిక కోసం కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఐక్య కులాల వేదిక ప్రతినిధులు రాములు, దాసు, స్వామి, జ్ఞానేశ్వర్, బిక్షపతి, లక్ష్మీ నారాయణ, బాలయ్య, శ్రీనివాస్, రామరాజు, దీపక్, నర్సయ్య, ధర్మపురి తదితరులు ఉన్నారు.

కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలు శోచనీయం


మాట్లాడుతున్న టీఎంహెచ్‌పీఎస్ సభ్యులు

రుద్రూర్: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తి వేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేవెళ్లలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ముస్లి హక్కుల పోరాట సమితి (టీఎంహెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాల్ మొహమ్మద్, బోధన్ డివిజన్ స్పోక్స్ పర్సన్ ఇర్ఫాన్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో టీఎంహెచ్‌పీఎస్ సభ్యులతో కల్సి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ హోం శాఖ మంత్రి పార్టీ కార్యకర్తలాగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో టీఎంహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముల్తాని, మండల అధ్యక్షుడు ముజాయిద్, ఉపాధ్యక్షుడు ఫహీం, ఎస్‌కె హైమద్, అఫ్రోజ్ పటేల్ పాల్గొన్నారు.

1010 రకం వడ్లను కొనాలి



పెర్కిట్(ఆర్మూర్) : రైస్ మిల్లర్లు 1010 రకం వడ్లను(దొడ్డు వడ్లు) కొనుగోలు కేంద్రాల నుంచి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్మూర్, ఆలూర్ మండల సొసైటీ చైర్మన్లు సోమవారం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు లారీలను త్వరగా పంపడమే కాకుండా కడ్తా తీయకుండా రైస్ మిల్లర్లను ఒప్పించాలని జేసీకి విన్నవించారు. జేసీని కలిసిన వారిలో సొసైటీల చైర్మన్లు కల్లెం భోజా రెడ్డి, సోమ హేమంత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, గంగా రెడ్డి, హన్మాండ్లు, భరత్ రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్, ముత్తెన్న తదితరులు ఉన్నారు.

కదం తొక్కిన వీవోఏలు..

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు సోమవారం ఆయా నియోజకవర్గాల్లో సమ్మెకు దిగారు. తమ వేతనాలను పెంచాలని, ఆరోగ్య, ప్రమాద బీమా కల్పించాలని, గౌరవ వేతనాన్ని నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే వేయాలని వారు డిమాండ్ చేశారు.


ఆర్మూర్ ఐకేపీ ఆఫీస్ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఐకేపీ వీవోఏలు


ముప్కాల్‌లో..


వేల్పూర్‌లో..


రుద్రూర్‌లో..


ఎడపల్లిలో..


భీమ్‌గల్‌లో..


నందిపేట్‌లో..

రేపు వర్ని మండల సమావేశం

వర్ని : వర్ని మండల సర్వసభ్య సమావేశం ఈనెల 26వ తేదీన ఎంపీపీ మేక శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బషీరుద్దీన్ వెల్లడించారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని సూచించారు. గత మూడు నెలల నుండి మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికను మండల సభకు తీసుకురావాలన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని సీపీఎంఎల్ ప్రజాపంథ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలో బాల్కొండ బీసీ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. బీసీ గణన కోసం, బీసీ హక్కుల కోసం ఈనెల 26న చలో బాల్కొండ బీసీ మహాసభ కార్యక్రమాన్ని సక్సెస్ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అబ్బగోని అశోక్ అన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు మేకపోతు నరేందర్ గౌడ్ హాజరవుతారన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఎడపల్లి(బోధన్) : జానకంపేట గ్రామంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ ఆధ్వర్యంలో మేడే వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంగమణి, లావణ్య, సౌమ్య, నాగమణి తదితరులున్నారు.

విద్యార్థులకు మెడల్స్ అందజేత



పెర్కిట్(ఆర్మూర్) : ఆర్మూర్ మున్సిపల్ పరిదిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో సోమవారం వార్షిక అవార్డుల ఉత్సవం నిర్వహించారు. పాఠశాలలో 2022–23లో సమ్మెటివ్ అసెస్‌మెంట్–2 పరీక్షల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ నలంద ప్రసాద్, నలంద సాగర్ మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం



పెర్కిట్(ఆర్మూర్) : మండలంలోని చేపూర్ గ్రామంలో సోమవారం ఆర్మూర్ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఇందూర్ సాయన్న శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీటీసీ బాల నర్సయ్య, కళాశాల ప్రిన్సిపల్ ధనవేణి, వైస్ ప్రిన్సిపల్ సుమంత, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారిణి బబిత, పీడీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గ్రాడ్యుయేషన్ డే


పట్టాలు అందుకున్న లోటస్ స్కూల్ విద్యార్థులు


పట్టాలు అందుకున్న జెంటిల్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో ఉన్న లోటస్ పాఠశాల ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను జరుపుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఏదగాలని పాఠశాల కరస్పాండెంట్ అంబిక అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్, పల్లవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి

పెర్కిట్(ఆర్మూర్) : పాఠశాలల్లో విద్యార్థులకు స్ఫూర్తిని నింపే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంఈవో రాజ గంగారం అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జెంటిల్ కిడ్స్ పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా నిర్వహించారు. ప్రైమరీకి వెళ్తున్న విద్యార్థులకు పట్టాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్, ప్రిన్సిపల్ లత తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బోధన్‌లో కరపత్రాల ఆవిష్కరణ

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన బోధన్ కేంద్రంగా తలపెట్టిన హలో మహజన– ఛలో బోధన్ కరపత్రాలను ఐక్య కులాల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఎంఎస్పీ జిల్లా కో– ఆర్డినేటర్ డల్లా సురేష్, ఐక్య కులాల వేదిక ప్రతినిధులు రాములు, దాసు, స్వామి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మాక్లూర్ : మండలంలోని మదన్‌పల్లి, ఒడ్డెట్‌పల్లి, ముత్యంపల్లి, చిన్నాపూర్ గ్రామాలలో జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సోమవారం రాత్రి జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రారంభించారు. మండలంలోని 15 గ్రామాలకు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. మదన్‌పల్లి సర్పంచ్ ఎనుగంటి శంకర్‌గౌడ్, ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న, ఒడ్డెట్‌పల్లి సర్పంచ్ సుధా, ముత్యంపల్లి సర్పంచ్ మల్లుబాయి, చిన్నాపూర్ సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ జీపీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థాపకుడు బలవంత్‌రాయ్ మెహతా చిత్రపటానికి నివాళులర్పించారు. సర్పంచ్ పద్మ, ఉప సర్పంచ్ రాజేశ్వర్, కార్యదర్శి నర్సయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని 2వ వార్డు వడ్డెర కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాటుకురీ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత రోటరియన్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ ఖాందేష్ సంగీత వారికి ప్లేట్లు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, జి సాయన్న పాల్గొన్నారు.

ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని ఆపండి..

బాల్కొండ : ముప్కాల్ మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ పక్కన నిర్మిస్తున్న నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని ఆపాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నాయకుడు సంతోశ్ సోమవారం ఈవో విజయ్‌కు ఫిర్యాదు చేశారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఘన సన్మానం

బోధన్‌రూరల్(బోధన్) : బోధన్ రూరల్ పీఎస్ నుంచి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆశయ్యను ఘనంగా సన్మానించారు. ఎస్సై సందీప్, సిబ్బంది ఆశయ్యను శాలువ, పూలమాలతో సన్మానించారు.

ఘనంగా బీరప్ప కల్యాణోత్సవం

బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని పెగడపల్లిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కామరతి కళ్యాణోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో బీరప్ప కామ రతి కళ్యాణోత్సవం పురష్కరించుకుని పూజలు నిర్వహించారు.

లింగాపూర్‌లో కంటివెలుగు ప్రారంభం

నవీపేట : మండలంలోని లింగాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సాయిలు సోమవారం ప్రారంభించారు. ఎంపీటీసీ సాధన బీఆర్ఎస్ నాయకులు బుచ్చన్న, వార్డు మెంబర్లు లక్ష్మి, సాయిలు, జీపీ కార్యదర్శి వనజ, మెడికల్ ఆఫీసర్ కవిత ఉన్నారు.

కొమురంభీం విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

మోర్తాడ్ : మండలంలోని ధర్మోరాలో కొమురంభీం విగ్రహం ఏర్పాటుకు సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివాసీ సేవా సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు.